భక్తులకు అన్నం వడ్డిస్తున్న బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్

కట్ట మైసమ్మ సన్నిధిలో
వినోద్‌కుమార్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 12 (నమస్తే తెలంగాణ): సిరిసిల్ల పట్టణంలోని బీవైనగర్‌లో గల బంగారు కట్టమైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ హాజరయ్యారు. మైసమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేశారు. ఆయన వెంట నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ దార్ల కీర్తన, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం కళ, నాయకులు గూడూరి ప్రవీణ్, బొల్లి రామ్మోహన్, తదితరులు ఉన్నారు.

వినోద్‌కుమార్‌ను
గెలిపించాలి

- సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి

ముస్తాబాద్ ఏప్రిల్ 12: తెలంగాణ గళం పార్లమెంట్‌లో వినిపించే దమ్మున్న నాయకుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌ను మరోసారి కరీంనగర్ ఎంపీగా గెలిపించాలని సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కొట్లాడే నాయకుడు వినోద్‌కుమార్‌కు పట్టం కట్టాలని కోరారు. పనిచేసే నాయకుడినే గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి వినో ద్‌కుమార్‌కు మద్దతు గా ఓట్లు అభ్యర్థిం చాలని పిలుపునిచ్చారు.

బైక్‌పై పడుకొని..
బావిలో పడి..

- ఇమాంబాద్ వద్ద యువకుడి మృతి
- మర్రిపల్లిలో విషాదం

కౌశిక్ (ఫైల్)

వేములవాడ రూరల్, ఏప్రిల్12: బైక్‌పై లాంగ్ జర్నీ చేసిన ఆ యువకుడు అలసిపోయాడు. కాసేపు రెస్ట్ తీసుకుందామని బైక్‌ను రోడ్డు పక్కన ఆపేసి.. దానిపైనే ఓ కునుకు తీశాడు. నిద్ర మత్తులో పక్కన ఉన్న బావిలో ప్రమాదవశాత్తు పడి మృతిచెందడంతో వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లిలో విషాదం నెలకొన్నది. వివరాల్లోకి వెళ్తే.. మర్రిపల్లి గ్రామానికి చెందిన రాచర్ల కౌశిక్(23) హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. గురువారం సాయంత్రం మర్రిపల్లి నుంచి హైదరాబాద్‌కు తన ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. సిద్దిపేట జిల్లా ఇమాంబాద్ వద్ద రోడ్డు పక్కనే తన ద్విచక్ర వాహనాన్ని ఆపాడు. నిద్ర రావడంతో బైక్‌పైనే కాసేపు పడుకున్నాడు. నిద్రమత్తులో పక్కనే ఉన్న బావిలో పడిపోయాడు. రాత్రి 9గంటల ప్రాంతంలో ఈ ఘటన జరుగగా, శుక్రవారం ఉదయం సమీప ప్రజలు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, కౌశిక్ మృతితో మర్రిపల్లిలో విషాదం నెలకొన్నది.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All

★Wanted interior site supervisor with 2-3 years experience to work at Raja Theatre, Karimnagar Contact no. 8121021251, hr.corp@asiancinemas.in
NT-mb swamy

FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All

CHANGE OF NAME

★I, PUJA BHANWARLAL RINWA, R/o. 1-5-287, Kaman road, Karimnagar, TS, Have changed my name as PUJA NIKUNJ VYAS, W/o. NIKUNJ VYAS
NT-311984

★I, PRIYA RAMAVTAR JOSHI, R/o. 1-5-287, Kamanroad, Karimnagar, TS, Have changed my name as PRIYA VYAS, W/o. ABHISHEK VYAS
NT-311984

★Maggidi Madhukar S/o. Maggidi Eshwara Chary, H.No. 1-1-53/27, Chilukawada Town & Mandal, Jagitiyal Dist, my Name was changed as Maggidi Likhith S/o Maggidi Eshwara Chary.
NTK-311160

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

వేతనాలు పెంచండి

- ముస్తాబాద్‌లో పంపు ఆపరేటర్లు, కార్మికుల నిరసన

ముస్తాబాద్ మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేస్తున్న జీపీ వాటర్ సప్లయ్ కార్మికులు

ముస్తాబాద్, ఏప్రిల్ 12: గ్రామ పంచాయతీల్లో మంచినీటి సరఫరా కార్మికులు, పంపు ఆపరేటర్లు తమ వేతనాలు పెంచాలని శుక్రవారం మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు సమయపాలన లేకుండా, పండుగ పూట కూడా విధులు నిర్వర్తిస్తున్న తమకు కేవలం ₹9,500 వేతనం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినందున కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. ప్రభుత్వం వెంటనే తమకు సెలవు దినాలను వర్తింపచేసి, 8గంటల డ్యూటీ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం ₹21 వెయ్యి ఇవ్వాలని కోరారు.

'మధుబాల' టాకీస్ ఇకలేదు

తంగళ్లపల్లి మండల కేంద్రంలో పూర్తిగా నేలమట్టమైన మధుబాల టాకీస్

తంగళ్లపల్లిలోని మానేరు వంతెన పక్కన సిరిసిల్ల-సిద్దిపేట రహదారి ఆనుకొని ఉన్న మధుబాల టాకీస్‌ను తొలగించారు. 1988లో మాజీ ఎమ్మెల్యే జువ్వాడి నర్సింగరావు ఈ థియేటర్‌ను నిర్మించగా, 1990లో ప్రారంభించారు. హిందీ, తెలుగులో శృంగార చిత్రాలను ప్రదర్శనకు ఫేమస్ అయిన ఈ థియేటర్‌కు ఉమ్మడి జిల్లాల నుంచి ప్రేక్షకులు వచ్చేవారు. ఆరేడు ఏండ్ల వరకు కొనసాగిన ఈ టాకీస్, 1997లో నక్షల్స్ ప్రొజెక్టర్లను పేల్చివేయడంతో మూతపడింది. కొన్నాళ్లపాటు ఇందులో సైజింగ్ పరిశ్రమ కొనసాగింది. హైదరాబాద్‌కు చెందిన ఓ సంస్థ మల్టీప్లెక్స్ నిర్మాణం చేపట్టనుండగా, ఇటీవల పూర్తిగా నేలమట్టం చేశారు.

- సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 12

ప్రభుత్వ క్వార్టర్‌లో 'ఆది' గృహప్రవేశం

ముఖ్యమంత్రికి పూలబొకే అందిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ఏప్రిల్ 12: హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 25నంబర్ క్వార్టర్‌లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్-వనజ దంపతులు శుక్రవారం గృహ ప్రవేశం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై ఆది శ్రీనివాస్ దంపతులను సన్మానించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డిని ఆది శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో వార్షికోత్సవం

వేములవాడ, ఏప్రిల్12: పట్టణంలో గాంధీనగర్, ముదిరాజ్ వీధిలో గల అంగన్‌వాడీ క్రేందాలను గాంధీనగర్ సెంటర్‌లో ఐసీడీఎస్ సీడీపీవో ఎల్లయ్య ఆదేశాల మేరకు శుక్రవారం వార్షికోత్సవాన్ని నిర్వహించారు. చిన్నారులు, తల్లులకు సూపర్‌వైజర్ కనకమ్మ, టీచర్లు వాణిశ్రీ, నాగజ్యోతి ఆధ్వర్యంలో ఆటలపోటీలు నిర్వహించారు. అలాగే ప్రీ స్కూల్‌పై అవగాహన కల్పించారు. చిన్నారులకు సూపర్ వైజర్ కనకమ్మ బహుమతులు అందించారు.

గాంధీనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో వార్షికోత్సవ వేడుకలు

పోటెత్తిన భక్తజనం

వేములవాడ టౌన్, ఏప్రిల్ 12: వేములవాడ రాజన్న ఆలయం శుక్రవారం రద్దీగా కనిపించింది. వేకువజాము నుంచే భక్తులు ధర్మగుండంలో పవిత్రస్నానాలు ఆచరించి, రాజన్నకు కోడెమొక్కు చెల్లించుకుని స్వామివారిని దర్శించుకున్నారు. దాదాపు 8వేలకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకోగా, రూ.11లక్షలకు పైగా ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు వెల్లడించారు.

అభివృద్ధి పనుల పరిశీలన

చందుర్తి, ఏప్రిల్ 12: మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులను కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. వేములవాడ నుంచి కథలాపూర్ వెళ్తుండగా, మండల కేంద్రంలో ఎంపీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణాలను పర్యవేక్షించారు. ఆయన వెంట జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు భాస్కర్, తిరుపతి ఉన్నారు.

జయంత్యుత్సవాలను
విజయవంతం చేయాలి

మండల కేంద్రంలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇల్లంతకుంట, ఏప్రిల్ 12: ప్రతిఒక్కరూ భాగస్వాములై ఈ నెల 14న నిర్వహించే బాబా సాహెబ్ అంబేద్కర్ జయంత్యుత్సవాలను విజయవంతం చేయాలని మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షు డు తడుకపెల్లి భూమయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం అన్ని గ్రామాల అధ్యక్షులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. వల్లపంట్లలో సాయంత్రం 4గంటలకు నిర్వహించే సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇక్కడ నాయకులు రాకేశ్, నర్సయ్య, వెంకట్, రాజేశం, శంకర్, బాబు, మధు, కుమార్, తదితరులు ఉన్నారు.

అజ్మతుల్లా హుస్సేనిను కలిసిన చిక్కాల

గంభీరావుపేట, ఏప్రిల్ 12: రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనిను శుక్రవారం మండల కేంద్రంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా నియమితులై మొదటిసారి స్వగ్రామానికి విచ్చేసిన ఆయనను చిక్కాల కలిశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, నాయకులు కమ్మరి రాజారాం, లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి, చేరాల వెంకటస్వామిగౌడ్, అందె సుభాష్, తదితరులు ఉన్నారు.

రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్ఎస్ నాయకులు

సీనియర్ సిటిజన్స్ డిమాండ్లు పరిష్కరించాలి

జగిత్యాల, ఏప్రిల్ 12 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ సిటిజన్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ అల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవా రం జిల్లా కార్యాలయంలో జిల్లా, డివిజన్, మండల, గ్రామ ప్రతినిధులకు వయోవృద్ధుల చట్టం పుస్తకాలను హరి అశోక్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వృద్ధుల కోసం ప్రత్యేక సంక్షేమ శాఖ ఏర్పాటు చేయాలన్నారు. వృద్ధుల సమావేశ భవనం కోసం హైదరాబాద్‌లో రెండెకరాల ప్రభుత్వ భూమి కేటాయించి, భవన నిర్మాణం కోసం రూ.10 కోట్ల నిధులు కేటాయించాలని, ఆర్టీసీ బస్సుల్లో వృద్ధులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు హన్మంత్ రెడ్డి, బొల్లం విజయ్, ఎండీ యాకూబ్, కోశాధికారి ప్రకాశ్‌రావు, అశోక్‌రావు ఉన్నారు.

వేములవాడ పట్టణంలోని ఓ కాలనీలో తిరుగుతున్న ఆవులు

తాగునీటి కోసం
జీవాల తండ్లాట

ఎండలు దంచికొడుతుండగా తాగునీటి కోసం జీవాలు తండ్లాడుతున్నాయి. వేములవాడ పట్టణంలో పదుల సంఖ్యలో పశువులు నిత్యం తిరుగుతుండగా తాగునీటి కోసం కాలనీలోని ఇళ్లల్లోకి వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పశువుల దాహార్తి కోసం పట్టణంలో తొట్టీలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.
– వేములవాడ, ఏప్రిల్12

అభివృద్ధికి చిరునామా
వినోద్‌కుమార్

గంగాధర, ఏప్రిల్ 12: కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి బోయినపల్లి వినోద్‌కుమార్ చిరునామాగా నిలుస్తారని ఆయన సతీమణి డాక్టర్ మాధవి పేర్కొన్నారు. మండలంలోని కురిక్యాల, నాగిరెడ్డిపూర్, కాచిరెడ్డిపల్లి గ్రామాల్లో శుక్రవారం ఆమె వినోద్‌కుమార్ తరపున ఉపాధిహామీ కూలీలతో ముఖాముఖి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవి మాట్లాడుతూ, ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో తన గళాన్ని వినిపిస్తారని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధనలో కేసీఆర్ వెంట నడిచిన గొప్ప నాయకుడు వినోద్‌కుమార్ అని కొనియాడారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సమస్యలపై వినోద్‌కుమార్‌కు సంపూర్ణ అవగాహన ఉందన్నారు. కుల మతాలను అడ్డు పెట్టుకుని ఓట్ల రాజకీయం చేయడం వినోద్‌కుమార్‌కు రాదని, అభివృద్ధి చేయడం మాత్రమే వచ్చన్నారు. కరీంనగర్‌ను రూ. వెయ్యి కోట్లతో అభివృద్ధి చేశారని, 3 లక్షల జనాభా లేకున్నా స్మార్ట్ సిటీ తీసుకు వచ్చారని, కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వేలైన్‌ను మంజూరు చేయించారని, కేంద్రంతో కొట్లాడి జాతీయ రహదారులను తీసుకువచ్చారని గుర్తు చేశారు. కొండగట్టులో కొత్త కోనేరు, కల్యాణకట్ట, వేములవాడలో గుడి చెరువులో విశాలమైన పార్కింగ్, మానేరు రివర్ ఫ్రంట్, తీగల వంతెన వంటి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించారని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో వినోద్‌కుమార్‌ను ఆశీర్వదించి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, మాజీ ఎంపీపీ సత్తినేని భాగ్యలత, నాయకులు పంజాల ఆంజనేయులు, జోగు లక్ష్మీరాజం పాల్గొన్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల అస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇనవోక్ చేయుట బ్యాంకుకు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రికోర్స్ పద్ధతి లేని విధంగా'' తేదీ: 23 ఏప్రిల్ 2024న మ. 12.30 గం. నుండి మ. 3.30 గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	జగిత్యాల	xxxxxxxxxxx3910	పల్లె ప్రేమ్ కుమార్	39803	28-ఫిబ్రవరి-24	9.6	9.5
2	రామగుండం	xxxxxxxxxxx8107	వేదాంతం ప్రమోద్ కుమార్	64302.15	02-ఏప్రిల్-24	17.93	17.08
3	రామగుండం	xxxxxxxxxxx4890	బానోత్ లక్ష్మి	249956	15-మార్చి-24	67.28	65.92
4	సిరిసిల్ల KRN TG	xxxxxxxxxxx8967	శివరాత్రి మధు	42931	16-జనవరి-24	9.5	9.01
5	సిరిసిల్ల KRN TG	xxxxxxxxxxx0201	చింపిరి భాగ్య లక్ష్మి	131910	28-ఫిబ్రవరి-24	35.23	30.65
6	సిరిసిల్ల KRN TG	xxxxxxxxxxx0786	నక్క నాగరాజు	42500	15-మార్చి-24	13.51	11.76

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అధారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో https://gold.samil.in (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. 12.30 గం. నుండి మ.3.30 గం. మధ్య (సమయం) నిర్వహించబడును.
సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ https://gold.samil.in (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.
అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

సంకెపల్లిలో రైతులతో మాట్లాడుతున్న ఎంపీ బండి సంజయ్‌కుమార్

కాంగ్రెస్‌కు అధికారమిచ్చి..
ప్రజలు బాధపడుతున్నారు

- నాపై చేసిన ఆరోపణలపై విచారణ చేపట్టాలి
- సంకెపల్లి, నమిలిగుండుపల్లి పర్యటనల్లో ఎంపీ సంజయ్

వేములవాడ రూరల్, ఏప్రిల్ 12: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చినందుకు ప్రజలు బాధపడుతున్నారని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఆరోపించారు. వేములవాడ మండలం సంకెపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ, కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటి వరకు కొనుగోళ్లు ఎందుకు చేపట్టడంలేదని ప్రశ్నించారు. తన అవినీతిని బయటపెడతానని మంత్రి పొన్నం ప్రభాకర్ అంటున్నాడని, వెంటనే విచారణ చేపట్టాలని లేకపోతే మంత్రి క్షమాపణ చెప్పాలన్నారు. పార్లమెంట్ పరిధిలో ఎంతమంది మహిళల ఖాతాల్లో రూ.2,500 వేశారు? ఎంతమందికి పింఛన్లు ఇచ్చారు? ఎంతమంది రైతుల ఖాతాలో రైతుభరోసా జమ చేశారో చెప్పాలన్నా రు. ఆయన వెంట పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, నియోజకవర్గ ఇన్‌చార్జి చెన్నమనేని వికాస్‌రావు, ఎంపీటీసీ లహరి, శేఖర్, అనిల్ ఉన్నారు.

ప్రతిష్ఠాపనోత్సవానికి రండి

వేడుకకు రావాలని కేటీఆర్‌ను ఆహ్వానిస్తున్న మండెపల్లి ముదిరాజ్ సంఘ నాయకులు

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 12: తంగళ్లపల్లి మండలం మండెపల్లిలో ఈ నెల 14 నుంచి జరిగే పెద్దమ్మ ఆలయ పునఃప్రతిష్ఠాపనోత్సవానికి రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను మండెపల్లిలోని ముదిరాజ్ సంఘం నేతలు ఆహ్వానించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు గనప మదన్‌రెడ్డి, బుస్స లింగం, సంఘం సభ్యులు ఉన్నారు.

ఘనంగా మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠ

బీవైనగర్‌లో బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న కొండూరి, నేతలు

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 12: జిల్లా కేంద్రంలోని 34వ వార్డులో బంగారు మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనమహోత్సవం కనులపండుగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఇక్కడ నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, కౌన్సిలర్ దార్ల కీర్తన, నేతలు కల్లూరి లత, ఆకుల కృష్ణ, మధు ఉన్నారు.

సేవాభావం అభినందనీయం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ బైరగోని లావణ్య

చందుర్తి, ఏప్రిల్ 12: ప్రజలకు సేవచేసేందుకు ముందుకురావడం అభినందనీయమని ఎంపీపీ బైరగోని లావణ్య కొనియాడారు.నర్సింగాపూర్‌లో బైరగోని సత్తవ్వ, సాయబు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించి, మాట్లాడారు. వేసవిలో ఎండలు ముదురుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఇక్కడ జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి బైరగోని రమేశ్‌గౌడ్, సెస్ గ్రామ అధికార ప్రతినిధి సంపునూరి దశరథం, నాయకులు ముత్యాల నరేశ్, గుర్రం దేవయ్య, కొత్త ఎల్లారెడ్డి, లక్ష్మీనర్సయ్య, పెరుక రాజయ్య, ఎర్రం శంకరయ్య, తదితరులు ఉన్నారు.

హంస వాహనంపై స్వామివారు

హంస వాహనంపై పురవీధులగుండా విహరిస్తున్న స్వామివారు

వేములవాడ టౌన్, ఏప్రిల్ 12: శ్రీరామనవమి నవరాత్రోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు శుక్రవారం ఉదయం స్వామివారికి స్థానాచార్యుడు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో అర్చకులు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. నవరాత్రోత్సవాల్లో భాగంగా రాత్రి ఉత్సవమూర్తులను ఒక హంస వాహనంపై, లక్ష్మీసమేత అనంతపద్మనాభ స్వామివార్లను ఇంకో హంస వాహనంపై ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేయించి, పురవీధులగుండా ఊరేగించారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

తెలంగాణచౌక్, ఏప్రిల్ 12: ఆర్టీసీ లాజిస్టిక్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. లాజిస్టిక్ రీజియన్ ఏటీఎం సదాశివ్, సిబ్బంది శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిశారు. భద్రాద్రి సీతారాముల కల్యాణ తలంబ్రాలను ఆర్టీసీ లాజిస్టిక్ ద్వారా భక్తులకు అందజేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లాభపేక్ష లేకుండా భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ అందిస్తున్న సేవలను అభినందించారు. అనంతరం రూ.150 చెల్లించి తలంబ్రాలను బుకింగ్ చేశారు.